www.vishalabharati.com
epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్
05 నవంబర్ 2023

# విశాల భారతి

GREATER HYDERABAD

తెలుగు దినపత్రిక

## గ్లామర్ ప్రపంచానికి టోనీ అండ్ గై ఎస్సెన్షియల్స్..

నేటితరం అందానికి అధిక ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని గ్లామర్ ప్రపంచానికి టోనీ అండ్ గై ఎస్సెన్షియల్స్ నూతన బ్రాంచ్ ను అల్వాల్లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శనివారం ఆ శాఖను ప్రోప్రైటర్ సరితా దండే, వివిధ మోడల్స్ తో కలిసి నటి హిమజ ప్రారంభించారు.

2





## గీతంను సందర్శించిన భవన్స్ విద్యార్థులు

హైదరాబాద్, ఫిల్మ్ నగర్ లోని భవన్స్ పబ్లిక్ స్కూల్ విద్యాశ్రమం 12వ తరగతి విద్యార్థులు శనివారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. విద్యా పర్యటనలో భాగంగా వచ్చిన 130 మందికి పైగా విద్యార్థులు

2



## విశ్వరూప మహాసభకు లక్షలాదిగా తరలిరండి

- మాదిగల ఐక్యతను చాటుదాం
- వర్గీకరణ బిల్లును సాధించుకుందాం
- వర్గీకరణకు సహకరించని రాజకీయ పార్టీలకు తగిన బుద్ధి చెప్పదాం
- ఎమ్మార్పీఎస్ మేడ్చల్ మండల అధ్యక్షులు పరుశురాం మాదిగ

3



## బిఆర్ఎస్ గెలిపే లక్ష్యంగా ప్రచారం

రానున్న శాసన సభ ఎన్నికల్లో చమకూర మల్లారెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పీర్జాదిగూడ కార్పొరేటర్ దోంతిరి హరిశంకర్ రెడ్డి అన్నారు. సంక్షేమ పథకాలే బి.ఆర్. ఏస్ గెలుపుకు పునాదులని ఆయన అన్నారు.

3



# కారెక్కిన కమలం పార్టీ బొల్లారం కౌన్సిలర్లు

- ఇద్దరు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యుల చేరిక
- మతతత్వ పార్టీలకు తెలంగాణలో స్థానం లేదు
- రేటెంత రెడ్డిగా మారిన రేవంత్ రెడ్డి
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు-విశాలభారతి:**

కమలం పార్టీ బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్లు కారెక్కారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని బిజెపి పార్టీ కౌన్సిలర్లు సాయి కిరణ్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, కోఆప్షన్ సభ్యులు రంగారెడ్డి, సీనియర్ నాయకులు నారాయణ యాదవ్, ఉదయ్, పవన్ యాదవ్ తదితరులు మాజీ జెడ్పిటిసి కులం బాల్ రెడ్డి అధ్వర్యంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. పోరాడి సాధించుకున్న తెలంగాణలో మత తత్వ పార్టీలకు చోటు లేదని, పొరపాటున కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ప్రజలకు అంధకారమే మిగులుతుందని అన్నారు. మతతత్వ నినాదమే ఎజెండాగా ముందుకు సాగుతున్న బిజెపికి డిపాజిట్లు సైతం దక్కబోవని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్రానికి కేటాయించే నిధులతో పాటు మెడికల్ కళాశాల కేటాయింపుల్లోనూ తీవ్ర అన్యాయం చేసిందని అన్నారు. ఓటుకు నోటు కేసులో నిందితుడుగా ఉన్న పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి నేడు రేటెంత రెడ్డిగా మారిపోయారని ఘాటుగా విమర్శించారు.. అంగట్లో కూరగాయల వలె సీట్లను అమ్ముకుంటున్నారని

..మిగతా |2| లో



## కమలం టూ సింహం

- రూటు మార్చిన పివిఆర్.
- బీజేపీ వీడి ఎ ఐ ఎఫ్ బి లోకి

2



## తమ్మునికి టికెట్టు.. అన్నా రాజీనామా..

2

vishalabharathi
Telugu Daily
విశాల భారతి
తెలుగు దినపత్రిక

GREATER HYDERABAD
GENERAL NEWS

www.vishalabharati.com
epaper:vishalabharati.com

02
ఆదివారం,
05 నవంబర్ 2023
హైదరాబాద్





# కారెక్కిన కమలం పార్టీ బొల్లారం కౌన్సిలర్లు

- ఇద్దరు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యుల చేరిక
- మతతత్వ పార్టీలకు తెలంగాణలో స్థానం లేదు
- రేటెంత రెడ్డిగా మారిన రేవంత్ రెడ్డి
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరువిశాలభారతి:** కమలం పార్టీ బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్లు కారెక్కారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని బిజెపి పార్టీ కౌన్సిలర్లు సాయి కిరణ్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, కో ఆప్షన్ సభ్యులు రంగారెడ్డి, సీనియర్ నాయకులు నారాయణ యాదవ్, ఉదయ్, పవన్ యాదవ్ తదితరులు మాజీ జెడ్పిటిసి కులం బాల్ రెడ్డి అధ్వర్యంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ .. పోరాడి సాధించుకున్న తెలంగాణలో మతతత్వ పార్టీలకు చోటు లేదని, పొరపాటున కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ప్రజలకు అంధకారమే మిగులుతుందని అన్నారు. మతతత్వ నినాదమే ఎజెండాగా ముందుకు సాగుతున్న బిజెపికి డిపాజిట్లు సైతం దక్కబోవని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్రానికి కేటాయించే నిధులతో పాటు మెడికల్ కళాశాల కేటాయింపుల్లోనూ తీవ్ర అన్యాయం చేసిందని అన్నారు. ఓటుకు నోటు కేసులో నిందితుడుగా ఉన్న పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి నేడు రేటెంత రెడ్డిగా మారిపోయారని ఘాటుగా విమర్శించారు.. అంగట్లో కూరగాయల వలె సీట్లను అమ్ముకుంటున్నారని విమర్శించారు. 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోని కాంగ్రెస్నా యకులు నేడు అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామంటూ ప్రకటనలు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఎన్నికల్లో ప్రకటించిన మేనిఫెస్టోలను అమలు చేసే సంస్కృతికి కాంగ్రెస్ పార్టీ పూర్తి విరుద్ధమని అన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, టిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, కౌన్సిలర్ వేణుపాల్ రెడ్డి, సతీష్ బాలమణి రత్నం, బీరప్ప, శైలజ పుండరీకం, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



### తెలంగాణలో ప్రతిపక్షాలకు చాన్సే లేదు..
### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
### గులాబీ పార్టీలోకి ముత్తంగి, కిష్టారెడ్డిపేట కాంగ్రెస్ నాయకులు

**పటాన్ చెరువిశాలభారతి :** బిఆర్ఎస్ పార్టీలో కాంగ్రెస్, బిజెపి పార్టీ నాయకుల చేరికల జోరు కొనసాగుతూనే ఉంది. తాజాగా అమీన్ పూర్ మండలం కిష్టారెడ్డిపేట, పటాన్ చెరు మండలం ముత్తంగి జై భీమ్ కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శనివారం సాయంత్రం బిఆర్ఎస్ అభ్యర్థి, స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణల సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బిజెపి, కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. కృష్ణారెడ్డి పేట కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మణ్, మహేందర్, బాబురావు, రవి, యూసుఫ్, సాయికుమార్, ముత్తంగి జై భీమ్ కాలనీకి చెందిన విటల్, ఆంటోనీ, పెంటయ్య, ఆనంద్, దుర్గయ్య తదితరులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

ఈ కార్యక్రమాల్లో అమీన్ పూర్ జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, పటాన్ చెరు వైస్ ఎంపీపీ స్వప్న శ్రీనివాస్, కిష్టారెడ్డిపేట గ్రామ సర్పంచ్ కృష్ణ, వైస్ ఎంపీపీ సునీత సత్యనారాయణ, ఐలాపూర్ సర్పంచ్ మల్లేష్, పటేల్ గూడ సర్పంచ్ నితీశా శ్రీకాంత్, జానకంపేట సర్పంచ్ పాండు, రాజు, సీనియర్ నాయకులు మేరాజ్ ఖాన్, రామకృష్ణ, శ్రీనివాస్, సీనియర్ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# గ్లామర్ ప్రపంచానికి టోనీ అండ్ గై ఎస్సెన్షియల్స్

**హైదరాబాద్,విశాల భారతి:** నేటితరం అందానికి అధిక ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని గ్లామర్ ప్రపంచానికి టోనీ అండ్ గై ఎస్సెన్షియల్స్ నూతన బ్రాంచ్ ను అల్వాల్లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శనివారం ఆ శాఖను ప్రోప్రైటర్ సరితా దండే, వివిధ మోడల్స్ తో కలిసి నటి హిమజ ప్రారంభించారు. ఈ శాఖ ద్వారా తల నుండి బొటనవేలు వరకు హెయిర్ స్టైల్, మేకప్, స్కిన్ కేర్, నేయిల్, ఆర్ట్ సౌందర్య సేవల యొక్క సమగ్ర శ్రేణిని సరితా దండే వివరించారు. అనంతరం నటి హిమజ మాట్లాడుతూ నేటితరం అందానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాత బ్యూటీ అండ్ హెయిర్ సెలూన్ అయినా టోనీ అండ్ గై ఎస్సెన్షియల్స్ కుటుంబానికి ఉత్తేజ కరమైన అందం స్వీయ రక్షణ ఇస్తుందని చెప్పారు.



# తమ్మునికి టికెట్టు.. అన్నా రాజీనామా..

**ముషీరాబాద్,విశాల భారతి:** తమ్మునికి బిజెపి టికెట్ రావడంతో అన్న కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. నియోజకవర్గ బిజెపి అభ్యర్థిగా పూస రాజు ను బిజెపి అధిష్టానం ప్రకటించింది. అయితే పూసరాజు అన్న పూస శ్రీకృష్ణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తమ్మునికి టికెట్ రావడంతో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. శనివారం ముషీరాబాద్ లోని తన కార్యాలయంలో బీజేవైఎం నగర అధ్యక్షులు మద్దూరి శివాజీ తో కలిసి ఆయన మాట్లాడారు. తన తండ్రి పూస స్వామి ఇందిరా గాంధీ హయాం నుంచి కాంగ్రెస్ లో ఉన్నామని మా తండ్రి పూస స్వామి ఎమ్మెల్యే టికెట్ కోసం ప్రయత్నం చేసి విఫలమయ్యారు. తాను సైతం కాంగ్రెస్ లో ఉండి 2009 లో బోలాక్పూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కార్పొరేట్ గా పోటీ చేయడం జరిగిందని వివరించారు.ఇన్ని నెలలు పార్టీలో పని చేసినా కూడా న్యాయం జరగలేదన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో ముషీరాబాద్ నియోజకవర్గం నుండి తన తమ్ముడు పూస రాజుకు బిజెపి అధిష్టానం టికెట్ కేటాయించడంతో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తండ్రి కళ ప్రయత్నం దృష్టిలో ఉంచుకొని తన తమ్ముడు గెలుపు కోసం సాయ శక్తుల కృషి చేస్తానని ప్రజలు కూడా మద్దతు తెలపాలని కోరారు.

# గీతంను సందర్శించిన భవన్స్ విద్యార్థులు

**పటాన్‌చెరువిశాలభారతి:** హైదరాబాద్, ఫిల్మ్ నగర్ లోని భవన్స్ పబ్లిక్ స్కూల్ విద్యాశ్రమం 12వ తరగతి విద్యార్థులు శనివారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. విద్యా పర్యటనలో భాగంగా వచ్చిన 130 మందికి పైగా విద్యార్థులు గీతం ప్రాంగణంలోని మౌలిక సదుపాయాలు, ప్రయోగశాలలు, క్రీడా సౌకర్యాలు, నాలెడ్జ్ రిసోర్స్ సెంటర్ గా పిలిచే గ్రంథాలయం, ఇతర సౌకర్యాల గురించి సమగ్ర అవగాహనను ఏర్పరచుకున్నారు. అలాగే గీతం అధ్యాపకులతో ముఖాముఖి చర్చించి, తమ భవిష్యత్తు చదువు కొనసాగింపు ప్రణాళిక, ఎంపిక చేసుకోవాల్సిన కోర్సులపై ఓ అవగాహనకు వచ్చారు. గీతం కార్యకలాపాలు, అందజేస్తున్న ఇంజనీరింగ్, మేనేజ్మెంట్, సైన్స్, హ్యూమానిటీస్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్ వంటి వివిధ కోర్సుల వివరాలను కూడా భవన్స్ విద్యార్థులు తెలుసుకున్నారు. విశ్వవిద్యాలయ



విధానాలు, ప్రణాళిక, విద్యార్థుల అభివృద్ధి, వారు సాధించిన విజయాలు వంటి వాటిని గీతం అధ్యాపకులు వివరించారు. సందర్శనను మరింత ఆకర్షణీయంగా, సమాచార సేకరణకు వీలు కల్పించేలా చేయడానికి భవన్స్ విద్యార్థులను మూడు బృందాలుగా విభజించి, ఆయా ఇంజనీరింగ్ విభాగాలలోని ప్రత్యేకత, విద్యార్థులు నిర్వహిస్తున్న క్లబ్బులు, వారు తయారు చేసిన పలు సాంకేతిక నమూనాలను చూపించారు. ఆయా విభాగాలకు చెందిన వివరాలను అధ్యాపకులు సంక్షిప్తంగా భవన్స్ విద్యార్థులకు వివరించారు. వారి సందేహాలను నివృత్తి చేశారు. గీతం సందర్శనకు వచ్చిన భవన్స్ విద్యార్థులు, వారి అధ్యాపకులకు గీతం అడ్మిషన్స్ విభాగాధిపతి డాక్టర్ కె.శివకుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్శనలోని అనుభవాలు, సమాచారం నుంచి ప్రేరణ పొందాలని సూచించారు. చిన్నారుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆయన దీవించారు.

# కమలం టూ సింహం

- రూటు మార్చిన పివిఆర్
- బీజేపీ వీడి ఎ ఐ ఎఫ్ బి లోకి

**షాద్ నగర్,విశాలభారతి:** తన ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలతో నియోజకవర్గ ప్రజల మనసు గెలుచుకున్న పాలమూరు ట్రస్ట్ చైర్మన్, బీజేపీ నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి బీజేపీ అధిష్టానం మనసు మాత్రం గెలుచుకోలేక పోయాడు. బీజేపీ పార్టీ తమ ఎమ్మెల్యే అభ్యర్థిగా అందె బాబయ్యను ప్రకటించడంతో ఆవేదన చెందిన పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి తన అనుచరుల కోరిక మేరకు ఎన్నికల బరిలో నిలిచేందుకు సిద్ధం అయ్యారు. అందులో భాగంగా బీజేపీ ని వీడి శనివారం ఆయన ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ పార్టీలో చేరారు.ఎ ఐ ఎఫ్ బి చైర్మన్ సురేందర్ రెడ్డి, వైస్



చైర్మన్ ప్రసాద్ ఆధ్వర్యంలో పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పార్టీ సభ్యత్వం స్వీకరించాడు.ఈసందర్భంగా పివిఆర్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో ప్రజలకు జరుగుతున్న అన్యాయంపైన, దౌర్జన్యాల పైన, పేద ప్రజల కష్టాల పైన ఫార్వార్డ్ బ్లాక్ గుర్తు అయిన సింహం రూపంలో తాను సింగిల్ గానే అన్ని పార్టీల పైన యుద్ధం చేయనున్నట్లు తెలిపారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
ఆదివారం,
05 నవంబర్ 2023
హైదరాబాద్




# ఎల్బీనగర్ సీటు గెలిచి పార్టీకి గిఫ్ట్ ఇస్తా

- బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి ధీమా
- నాగోల్‌లో ప్రచారం షురూ

**ఎల్బీనగర్, విశాల భారతి:**
ఎల్బీనగర్ లో అరాచక పాలన సాగుతోంద ని బీజేపీ ఎల్బీనగర్ అభ్యర్థి సామ రంగారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం నాగోల్ డివిజన్ లో రంగారెడ్డి ప్రచారం నిర్వహించారు. ఆయా కాలనీలో ఓట ర్లను కలిసి బీజేపీకే ఓటు వేయాలని అభ్యర్థించా రు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడు తూ.. నియోజవర్గంలో కబ్జాలు, అక్రమాలకు పాల్పడి వెనుకేసుకున్న సొమ్ముతో ఇతర పార్టీల నాయకులను బీఆర్ఎస్ కొనుగోళ్లు చేస్తూ గెలవా లని ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఎల్బీనగర్ ప్రాంతంలో ప్రజాసమస్యలపై ఎవరు ఎంత చిత్త శుద్ధితో పనిచేస్తున్నారో.. ప్రజలకు తెలుసన్నారు. రెండు దశాబ్ధాలుగా నియోజకవర్గ ప్రజలకు ని స్వార్థంగా సేవ చేశానని, అందుకే నియోజకవర్గ ప్రజలు తనకు టికెట్ వచ్చిన వెంటనే ఎంతో సం తోషించారని రంగారెడ్డి అన్నారు. వారిపై నేను పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముచేయరని, కావున బీజేపీ తనపై పెట్టుకున్న విశ్వాసాన్ని నిలబెట్టుకో ని గెలిచి పార్టీకి ఎల్బీనగర్‌ఎమ్మెల్యే సీటు గిఫ్టుగా ఇస్తానని రంగారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కా ర్యక్రమంలో బీజేపీ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# వరదలప్పుడు రానోడు వరస కలిపి వస్తుండు..

- కష్టాల్లో గుర్తుకు రాని వరసలు ఎన్నికల్లో వస్తున్నయా?
- ఎల్బీనగర్ ప్రజలు ఆలోచించి ఓటెయ్యాలి
- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



**హయత్ నగర్, విశాల భారతి:** ఈ ప్రాంతంలో వరదలు వచ్చి ప్రజలు కష్టాలు పడుతున్నప్పుడు రాని నాయకుడు ఇప్పుడు వరసలతో పిలుస్తూ వస్తున్నాడని, ప్రజలు కష్టాల్లో గుర్తుకురాని వరసలు ఎన్నికలొచ్చేసరికి గుర్తుకువస్తున్నా యా? అని ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్‌రెడ్డి ఎద్దేవా చేశారు. శనివారం హయత్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సమక్షంలో హయత్‌నగర్ రంగనాయకుల గుట్ట బస్తీ, అంబేద్కర్ నగర్ కాలనీవాసులు దాదాపు 150 మంది బీఆర్ఎస్‌పార్టీలో చేరారు. వారికి సుధీర్ రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ లో చేరిన పలువురు మాట్లాడుతూ సుధీర్ రెడ్డి నియోజకవర్గానికి చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలు నచ్చి బీఆర్ఎస్‌లో చేరుతున్నా మన్నారు. అనంతరం సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో చిన్నపాటి వర్షానికి ఈ బస్తీ.. పక్కన ఉన్న బంజారా కాలనీ పూర్తిగా నీటమునిగిం దని గుర్తు చేశారు. ఎస్ఎన్‌డీపీ పనులు స్పీడప్ చేయించి ఎంత భారీ వర్షం వచ్చినా.. కాలనీల వాసులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు చేయిస్తున్నామని తెలిపారు. ఈ నియో జకవర్గాన్ని వేల కోట్ల రూపాయల వ్యయంతో ఎంతో అభివృద్ధి చేశానని సుధీర్‌రెడ్డి గుర్తు చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యమని సుధీర్‌రెడ్డి తెలిపారు. నియోజకవర్గం లో గల్లీ, గల్లీలో తిరిగిన అనుభవం నాకు ఉందని ఎమ్మెల్యే అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం కారుగుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ సాగర్, మల్లేశ ముదిరాజ్, స్కైలాబ్, మధు కాలనీ ప్రెసిడెంట్ తొండ వెంకటేశ్ , పుష్ప, నాగరాజు, తిరుపతి, స్వామి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# విశ్వరూప మహాసభకు లక్షలాదిగా తరలిరండి

- మాదిగల ఐక్యతను చాటుదాం
- వర్గీకరణ బిల్లును సాధించుకుందాం
- వర్గీకరణకు సహకరించని రాజకీయ పార్టీలకు తగిన బుద్ధి చెప్పదాం
- ఎమ్మార్పీఎస్ మేడ్చల్ మండల అధ్యక్షులు పరుశురాం మాదిగ

**మేడ్చల్, విశాలభారతి:** సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో జరిగే మాదిగల విశ్వరూప మహాసభ ను విజయవంతం చేయడానికి మేడ్చల్ మండల ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో పట్టణం లోని అంబేద్కర్ విగ్రహం దగ్గర వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ 11న జరిగే విశ్వ రూప మహాసభకు మాదిగలంతా లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఎస్సీ వర్గీకరణనే ప్రధాన ధ్యేయంగా ఉద్యమిం చాల్సిన సమయం ఆసన్నమైందని ప్రతి ఒక్కరూ ఈ ఉద్యమంలో పాలు పంచుకొని మాదిగల ఐక్య తను చాటాలని పిలుపునిచ్చారు. ఇప్పుడు జరిగే అసెంబ్లీ ఎన్నికలలో వర్గీకరణకు మద్దతు తెలపని పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని సూచించారు. ఎన్నో ఏండ్లుగా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పోరాటం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్ర భుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నా యని మండిపడ్డారు. వర్గీకరణ సాధించేవరకు విశ్రమించేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ఇంచార్జ్ రామచందర్, మేడ్చల్ మండల అధ్యక్షులు పరుశురాం మాదిగ, ఎమ్మా ర్పీఎస్ సీనియర్ నాయకులు బాల నరసింహ, రమేష్ బాబు, డబిలిపురం స్వామి, రామకృష్ణ, నర్సింగ్ రావు, తొంట బాలయ్య, భానుచందర్, పల్లేరు గాయల స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ గడ్డపై బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం

- దయనంద్ యాదవ్
- సంక్షేమ పథకాలే పార్టీకి విజయాన్ని కట్టబెడతాయి
- డబిల్ పూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయన్ని ప్రారంభించిన రాజా మల్లారెడ్డి





**మేడ్చల్ ,విశాలభారతి:**
మేడ్చల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చామకూర మల్లారెడ్డి భారీ మెజార్టీతో గెలవబో తున్నారని డబిల్ పూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. మేడ్చల్ మండల పరిధిలోని డబిల్ పూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ రాజా మల్లారెడ్డి, భాగ్య రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన రాజా మల్లారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భం గా గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడు తూ నవంబర్ 30న జరిగే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గ్రామ ప్రజలందరూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. మేడ్చల్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషిచేసిన మంత్రి మల్లా రెడ్డి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మేడ్చల్ నియో జకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే ఒక్క మల్లారెడ్డి తోనే సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా రాజా మల్లారెడ్డి మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చామకూర మల్లారెడ్డి భారీ మెజార్టీతో గెలవబో తున్నారని ధీమా వ్యక్తం చేశారు. పోరాడి సా ధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని, ప్రజల మద్దతు బీఆర్ఎస్ పార్టీకేనని, కారు జోరును ఎవరు ఆపలేరని అన్నారు. విలేకరు తో మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా మన రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు దిగ్విజయంగా అమలు పరుస్తున్న ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు. ప్రతిపక్షాల అధికారంలో ఉన్నప్పుడు రైతులను పట్టించుకున్న పాపన్న పోలేదని కరెంటు,నీళ్లు లేక పంటలు పండగ రైతులు ఆత్మహత్యలు చేసు కుంటుంటే చోద్యం చూసిన ప్రతిపక్ష పార్టీలు రైతు బాంధవుడు రైతుల కష్టం తెలిసిన వ్యక్తి కెసిఆర్ రైతులకు రైతు భీమా, రైతుబంధు, ఉచిత 24 గంటల విద్యుత్, కాలేశ్వరం ప్రాజెక్టు కట్టి బీడు భూములను సస్యశ్యామలం చేశారు. పేదింటి ఆడపిల్ల పెళ్లి చేయాలంటే అప్పుడు చేయాల్సిన పరిస్థితి ఉండేదని కెసిఆర్ ప్రభుత్వం ఏర్పడి నప్పటి నుండి కళ్యాణలక్ష్మి, షాది ముబారక్, పథకాలు అమలు చేసి ఆడపిల్లలకు మేనమా మయ్యారని అన్నారు. మిషన్ భగీరథ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నా రు. ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న అసత్య తెలంగాణ ప్రజలు నమ్మబోరని వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్షాలకు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కోఆప్షన్ గౌస్, మేడ్చల్ మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, డబిల్ పూర్ గ్రామ మాజీ సర్పంచ్ రాజమల్లారెడ్డి, డబిల్ పూర్ గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీరామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, యువజన అధ్యక్షుడు నందు, ఉపసర్పంచ్ సత్యనారాయణ, మాజీ ఎంపిటిసి సత్యనారాయణ, మాజీ ఉపస ర్పంచ్ అశోక్, వార్డు సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు భాగ్యరెడ్డి, తలారి అశోక్, స్వామి, శ్రీనివాస్, సుదర్శన్, ప్రసాద్, నర్సింగ్ రావు, సార రాజశేఖర్, ప్రేమ్ నాథ్, రవి, మాణిక్యం, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ గెలిపి లక్ష్యంగా ప్రచారం



## మల్లారెడ్డి గెలుపు ఖాయం.. కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి

**మేడిపల్లి,విశాలభారతి:** రానున్న శాసన సభ ఎన్నికల్లో చమకూర మల్లారెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పీర్జాదిగూడ కార్పొరేటర్ దోంతిరి హరిశంకర్ రెడ్డి అన్నారు.సంక్షేమ పథకాలే బి.ఆర్.ఎస్ గెలుపుకు పునాదులని ఆయన అన్నారు.బిఆర్ఎస్ గెలుపే లక్షయంగా గడప గడపకు ప్రచారం నిర్వహించిన హరిశంకర్ రెడ్డి రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమని ధీమా వ్యక్తం చేసారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com


# హామీలే తప్ప అమలు ఎక్కడ.?

- బిఆర్ఏస్ కు ఎందుకు ఓటేయ్యాలో
- ప్రీతిరెడ్డి యువతకు సమాధానం చెప్పాలి
- పీర్జాదిగూడ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు పంగ రాజు.



**మేడిపల్లి,విశాలభారతి:** మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మరోసారి పోటిలో ఉన్న చామకూర మల్లారెడ్డికి మరోసారి ఓటేందుకు వెయ్యాలో సమాధానం చెప్పాలని కాంగ్రెస్ ఎస్సీ సెల్ పీర్జాదీగూడ నగర అధ్యక్షుడు పంగ రాజు అన్నారు.ఈ మేరకు శనివారం నాడు పీర్జాదీగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2014 నుండి 2018 వరకు ఎంపీగా ఎన్నికై గెలిపించిన ప్రజలను మోసం చేసి స్వార్థ ప్రయోజనాల కోసం అధికార పార్టీ పంచన చేరిన మల్లారెడ్డి విలువల గురించి మాట్లాడడం సిగ్గుగా ఉందని అన్నారు.2018 లో నోట్ల కట్టలతో వచ్చి సిట్టింగ్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని కాదని టికెట్ తెచ్చుకొని ఎమ్మెల్యేగా,మంత్రిగా ఐదేండ్ల పాటు అధికారం వెలగపెట్టిన మల్లారెడ్డి నియోజకవర్గానికి ఏం చేశారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

**హామీలే తప్ప అమలు ఎక్కడ...?**

గత ఎన్నికల సమయంలో ఈ ప్రాంతంలో జూనియర్,డిగ్రీ కాలేజ్ ఏర్పాటు కోసం ఆరు నెలలు సమయం కావాలని ఒకవేళ సర్కారు కాలేజ్ ఏర్పాటు చెయ్యకపోతే తన స్వంత భవనంలో తరగతులు ప్రారంభమయ్యేలా చోరవ తీసుకుంటానని ఇచ్చిన హామీ ఎందుకో నెరవేర్చలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలో యువతకు సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన శిక్షణ కేంద్రాలు ఎందుకు ఏర్పాటు చెయ్యలేదో సమాధానం ఇస్తారా అని ప్రశ్నించారు. స్టేడియాలను ఏర్పాటు చేయడంలో ఎందుకు విఫలమయ్యారో మంత్రి తరుపున ప్రచారం చేస్తున్న కోడలు ప్రితి రెడ్డి సమాధానం చెప్పి అ తరువాత ప్రచారానికి రావాలని డిమాండ్ చేశారు.

**యువతకు మీరిచ్చే సమాధానం ఇదేనా...**

పీర్జాదీగూడ నగరంలో యువతి యువకులతో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న మల్లారెడ్డి కోడలు ప్రితి రెడ్డి ఈ నియోజకవర్గంలో మల్లారెడ్డి యువతకు ఏం చేసిండో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ముందు యువతతో సమావేశం ఏర్పాటు చేసినప్పుడు మేం గత ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోయామని చెప్పిన తరువాతనే యువతతో సమావేశం ఏర్పాటు చెయ్యాలని కోరారు.

# పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు నడుచుకుంటాం

**వల్లారపు శ్రీనివాస్ కుమార్**



**సికింద్రాబాద్,విశాలభారతి:** సికింద్రాబాద్ నియోజవర్గం తెలుగుదేశం పార్టీ సర్వసభ్య సమావేశం నియోజకవర్గం ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్ కుమార్ అధ్వర్యంలో బౌద్ధనగర్ లోని తన నివాసంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య నాయకులు తెలుగుదేశం పార్టీ అధిష్టానం నిర్ణయం ప్రకారమే నడుచుకుంటామని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ నియోజకవర్గ ఐదు డివిజన్స్ అధ్యక్షులు ,ప్రధాన కార్యదర్శులు బౌద్ధ నగర్ డివిజన్ అధ్యక్షులు,గరిగే ప్రవీణ్ , తార్నాక డివిజన్, గండికోట విజయ్ కుమార్, మెట్టుగుడ డివిజన్ అధ్యక్షులు తడక వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శులు ,రమేష్, లక్ష్మన్ ముదిరాజ్ , సీనియర్ నాయకులు పరిటాల విజయ్ సార్, నాలు బందు శ్రీనివాస్, ,రాష్ట్ర నాయకులు , బండి మురళి కృష్ణ , వెంకట స్వామి,రామారావు , చిరంజీవి రాజు , శశిరేఖ , పుష్ప , టెంట్ హౌస్ శంకర్, ప్రసాద్ , విజయ్ కుమార్ , రామారావు, నటరాజ్, రమేష్, రాజేష్, చంద్రమోహన్,మహేందర్, నర్సింహ, పవన్, గణేష్, రమేష్,రాజూ,విక్రమ్,మధు, సుధాకర్, నవీన్, మల్లేష్ , మోహన్, టైలర్ శ్రీనివాస్ , అలెక్స్,రాష్ట్ర నగర డివిజన్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేశంపేట ముదిరాజ్ ల అడుగులు కమలం వైపు





**బాబయ్య సమక్షంలో బీజేపీలో భారీ చేరికలు**

**షాద్ నగర్,విశాలభారతి:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంపై నమ్మకంతో ఇతర పార్టీల నాయకులు బీజేపీ వైపు అడుగులు వేస్తున్నారని షాద్ నగర్ బీజేపీ అభ్యర్థి అందెబాబయ్య అన్నారు.శనివారం షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలకేంద్రంలో ముదిరాజ్ సంఘం నాయకులు దాదాపు 300మంది బీజేపీ అభ్యర్థి అందెబాబయ్య సమక్షంలో బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు.పార్టీలో చేరిన వారికి కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు దొంగ హామీలతో ప్రజలను మోసం చేస్తున్నాయని,ఇంకా ఆ పార్టీలను నమ్మితే మన బతుకులు ఆగం అవుతాయని,ఆ పార్టీలకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు.అటు రాష్ట్రంలో, ఇటు నియోజకవర్గంలో బీజేపీని అధికారంలోకి తీసుకువచ్చి కాషాయ జెండాను రెపరెపలాడేందుకు ప్రతిఒక్కరు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి రొల్లు రఘురాం గౌడ్,జిల్లా కిసాన్ మోర్చ ఉపాధ్యక్షులు మోటె శ్రీనివాస్,జిల్లా స్వచ్ భారత్ కో కన్వీనర్ అభిషేక్ యాదవ్, జిల్లా ఓబీసీ మోర్చ అధికార ప్రతినిధి సొప్పరి నర్సింహ ముదిరాజ్, జిల్లా కార్యవర్గ సభ్యులు మాజీ మండల పార్టీ అధ్యక్షులు పల్లే అంజయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు మల్తుంకర్ శివాజీ,నాయకులు కానం ఉదయ్ గౌడ్,విఠల్ గౌడ్,భక్త వత్సల్, రెడ్యానాయక్,తట్టేపల్లి నర్సింహ,పల్లె అశోక్, రావుల రాకేష్,రొల్లు రమేష్ గౌడ్,తులసి వెంకటేశ్, కార్యకర్తలు, ముదిరాజు సంఘము నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల అభివృద్ధి బిజెపి పార్టీతోనే సాధ్యం

- బాలకృష్ణ ముదిరాజ్
- బీజేపీ బీసీ వర్గానికి ముఖ్యమంత్రిని కేటాయించడం హర్షనీయం



**మేడ్చల్, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల బహిరంగ సభలో బిజేపి జాతీయ నాయకత్వంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలంగాణలో భారతీయ జనతా పార్టీ పూర్తి మెజార్టీని తెలంగాణ ప్రజలు అధికారాన్ని అప్పగించడం ద్వారా బీసీ ముఖ్యమంత్రిని చేస్తానని ప్రకటించడం పట్లా హర్షం వ్యక్తం చేస్తున్నట్లు బీజేవైఎం మేడ్చల్ మండల ఉపాధ్యక్షుడు తలారి బాలకృష్ణ ముదిరాజ ్ తెలిపారు. స్వతంత్రం వచ్చిన తర్వాత ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని ఇంతవరకు కాంగ్రెస్, టిడిపి, బీఆర్ఎస్ రాజకీయ పార్టీలు ప్రకటించలేదని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డక ఎన్నికల వాగ్దానంలో బీఆర్ఎస్ పార్టీ దళితుని ముఖ్యమంత్రి చేస్తానని మోసగించిన కెసిఆర్ బీఆర్ఎస్ పార్టీలు. రాష్ట్రంలో బీసీలు దళితులు అత్యధిక జనాభా ఉండడం తెలంగాణ ఉద్యమంలో బడుగు బలహీన వర్గాల యువకులు తెలంగాణ రాష్ట్రం కోసం ఎంతోమంది బలి అయ్యారని తెలంగాణ లో బడుగు బలహీన వర్గాలకు అధికారం కావాలనే ఆకాంక్షను నెరవేర్చే దిశగా భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తేవాలని పిలుపునిస్తున్నాం అన్నారు. 1980 నుండి భారతీయ జనతా పార్టీ నాయకత్వం టైగర్ నరేంద్ర, బంగారు లక్ష్మణ్ , కె. లక్ష్మణ్, బండి సంజయ ్నాయకత్వం వహించారు అని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాం అన్నారు. భారతీయ జనతా పార్టీ సబ్కా సాత్ సబ్కా వికాస్ అధికార్ అనే లక్ష్యంతో పనిచేస్తుందని కెసిఆర్ అవినీతి అక్రమాల పాలన భూస్థాపితం చేయాలంటే కేవలం భారతీయ జనతా పార్టీతోనే సాధ్యం కావున తెలంగాణ ప్రజలు అత్యధిక మెజార్టీతో బిజెపిని అన్ని అసెంబ్లీ స్థానాల్లో గెలిపించాలని కోరుతున్నాం అన్నారు.

# నత్త నడకన ఉప్పల్‌నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులు

**త్వరితగతిన పూర్తి చేయాలి**

**డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్.**



**మేడిపల్లి,విశాలభారతి:** నత్త నడకన నడుస్తున్న ఎలివేటెడ్ కారిడార్ పనులను డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్ పర్యవేక్షించారు. నిరంతరం రద్దీగా ఉండే వరంగల్ జాతీయ రహదారిపై నిర్మిస్తున్న ఎలివేటెడ్ కారిడార్ పనులను త్వరితగతన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డిప్యూటీ అన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మహేష్,సీనియర్ నాయకులు అంజిరెడ్డితో కలిసి పనులను పర్యవేక్షించారు. జరగనున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించటంద్వారా రాష్ట్రం మరింత అభివృద్ధిపథంలో ముందుకు సాగుతుందని ఆయన అన్నారు.



# ఎం.ఎ.ముజీబ్ పోస్టర్ విడుదల చేసిన రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారు లక్ష్మా రెడ్డి

**ఉప్పల్,విశాలభారతి:** బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారు లక్ష్మా రెడ్డి, రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు ఎం.ఎ.ముజీబ్ పోస్టర్ని విడదలు చేశారు. ఎం.ఎ.ముజీబ్ మైనారిటీ సోదరులు అందరినీ ఏకడటి పై తెచ్చి బందరి లక్ష్మ రెడ్డి గారిని భారీ మెజారిటీతో విజయం సాధిస్తారని అష వ్యక్తం చేశారు. కేసీఆర్ మైనారిటీ లకు చిసిన పతకాలను పోస్టర్ రూపం లో ప్రింట్ చేసి మైనారిటీ సోదరులకు ఇంటి ఇంటి ప్రచారం చేస్తున్నారు. కేసీఆర్ మైనారిటీ లకు ఎల్లవేళల తోడు ఉంటు మైనారిటీ సన్షేమనికి కృషి చేస్తున్నరని చెప్పారు. రాష్ట్రం లోని అన్ని నియజకవర్గాల్లోనూ తను టీమ్ లను ఏర్పాటు చేసి ప్రచారం చేయిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ మతీన్, హిదయత్ అలి, షఫీ, సాబేర్, హుస్సేన్, బాబా, రహీమ్, రహ్మాన్, అఫ్జల్, అజీజ్ తదితరుల పాల్గొన్నారు.

విశాలభారతి
తెలుగు దినపత్రిక

vishalabharathi
Telugu Daily

GENERAL NEWS

www.vishalabharati.com
epaper:vishalabharati.com

05 ఆదివారం, 05 నవంబర్ 2023 హైదరాబాద్




# బీఆర్ఎస్ ప్రజల పార్టీ

**మార్తాండ్ నగర్ లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవంలో ప్రభుత్వ విప్ గాంధీ**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** సీఎం కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి పనులు ,సంక్షేమ పథకాలే బిఆర్ ఎస్ పార్టీకి శ్రీరామరక్ష అని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే అరేకాపూడి గాంధీ, కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ అన్నారు.బిఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే బలం, ప్రజలే బలగమని పేర్కొన్నారు. కొండాపూర్ డివిజన్ మార్తాండ్ నగర్ లో శనివారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవంలో కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ కలిసి ప్రభుత్వ విప్ గాంధీ పాల్గొని పూజలు చేశారు.అనంతరం గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణ, పలువురు యువ నాయకులు పార్టీలో చేరారు.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ ప్రజలు, కార్యకర్తల నుండి పుట్టిన పార్టీ అన్నారు. బలమైన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలే తమ గుండె ధైర్యమన్నారు.ఈ కార్యక్రమంలో కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్, మాజీ కార్పొరేటర్ నీలం రవీందర్ ముదిరాజ్, యువ నాయకులు ఆదిల్ పటేల్, సీనియర్ నాయకులు కృష్ణ, పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.






# 'బీఆర్ఎస్‌లోకి వలసల జోరు'

**తుర్కయంజాల్, విశాలభారతి:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్శితులై యువత బీఆర్ఎస్‌లో చేరుతోందని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. కిషన్‌రెడ్డి సమక్షంలో తుర్కయంజాల్ మన్నెగూడ, ఎన్ఎస్ఆర్‌నగర్ కాలనీకి చెందిన సీనియర్ నాయకులు చెవుల వంశీధర్, అతని అనుచరులు బీఆర్ఎస్‌లో చేరారు. వెలిమినేడులోని ఎమ్మెల్యే స్వగృహంలో కిషన్‌రెడ్డి వారికి కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమనే నమ్మకంతోనే బీఆర్ఎస్ వలసలు జోరందుకున్నాయని అన్నారు. సీఎం కేసీఆర్ హయంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందుతున్నాయని ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి అన్నారు. పార్టీలో చేరినవారికి పార్టీలో సముచిత స్థానం లభిస్తుందని, అందరికీ అండగా ఉంటామని కిషన్‌రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నంలో గులాబీ జెండా ఎగరవేసేందుకు ప్రతిఒక్కరూ బాధ్యతతో



పనిచేయాలని పిలుపునిచ్చారు. పనిచేసే నాయకులకు పార్టీలో ఎప్పటికీ గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కందాద లక్ష్మారెడ్డి, కందాద ముత్యం రెడ్డి, చెవుల శ్రీశైలం, చెవుల నరేదర్, కొండూరు వెంకటేశ్, మేతరి అశోక్, తలారి రవి, తలారి కిరణ్, వడ్డెమోని శ్రీకాంత్, నిమ్మ శ్రీహరి, గోగు కిట్టు, చెవుల కిరణ్, ఆవుల అచ్యుత్, మంద సురేష్, మంద శేఖర్, హనుమాండ్ల మణీత్, సాతిరి అంకిత్, ఎండీ హిర్ఫిత్, గడ్డం తిరుమలేశ్, గుండె రాఘవేంద్ర, మస్కూరి తరుణ్, బొమ్మరాజు శివ, సాయి, మన్నె సాయినాథ్, శ్యామల శివకిరణ్, తలారి కిశోర్, చెవుల సాయి తదితరులు ఉన్నారు.





# కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష

**పార్టీలో చేరిన వారిని సాదరంగా ఆహ్వానించి ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ప్రతి ఒక్కరూ ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారని, ప్రతి ఒక్కరూ ఆదరిస్తూ ఆశీర్వదిస్తున్నారని ప్రభుత్వ విప్ గాంధీ తెలిపారు. హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ కాలనీకి చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు,యువకులకు బిఆర్ ఎస్ తీర్థం పుచ్చుకున్నారు.బీఆర్ఎస్ హఫీజ్ పేట్ డివిజన్ అధ్యక్షులు బాలింగ్ గౌతమ్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరగా వారికి ప్రభుత్వ విప్ గాంధీ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సైనికుడిగా పనిచేయాలని, పార్టీని బలోపేతం చేయాలని, అందరికి మంచి భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. ప్రతి ఒక్క కార్యకర్తను కంటికి రెప్పలా చూసుకుంటామని, ప్రతి ఒక్కరం కష్టపడి బంగారు తెలంగాణలో భాగస్వాములం అవుదామని ప్రభుత్వ విప్ గాంధీ ఈ సందర్భంగా పేర్కొన్నారు.కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీ ఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, అభిమానులు మరియు వివిధ కాలనీ వాసులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ పార్టీ లో చేరిన వారిలో ముఖ్య నాయకులు బాలాజీ గౌడ్, శంకర్ ,శాంతప్ప, చిన్నప్ప, అంబాదాసు,నంద కిషోర్, శివ , నయీమ్, జాకీర్ ఉన్నారు.





# బోయిని పల్లి ఆర్య వైశ్యల మద్దతు కృష్ణా రావుకే

- **సేవాకార్యక్రమం లో గుప్తలు ముందన్న ఎంఎల్ఏ**
- **ఎం ఎల్ ఏ నిధులతో భవన నిర్మాణం చేస్తా**

**కూకట్పల్లి,విశాలభారతి:** కూకట్పల్లి నియోజకవర్గం బీ ఆర్ ఎస్ అభ్యర్థి మాధవరం కృష్ణా రావు ప్రతి పక్షాల పై దుమ్మెత్తారు.ఓటు హక్కు లేని వారు నియోజకవర్గం లో పోటీ చేయడం దురదుష్టకరం అని ఏద్దేవా చేశారు. స్థానిక బోయినపల్లి డివిజన్ ఆర్యవైశ్య సంఘం సభ్యులు టిఆర్ఎస్ పార్టీకి జై కొట్టి ముందుకు రావడం శుభ పరిణామం అని కొనియాడారు. మరో వైపు సంఘ సభ్యులు అందరూ కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు మద్దతుగా నిలిచారు. రాబోయే ఎన్నికల్లో తమ ఓటు టిఆర్ఎస్ కే అంటూ తీర్మానం చేశారు.

డివిజన్ లో ఆర్యవైశ్యలతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే కృష్ణారావు వారి సేవలను కొనియాడారు. సమాజ సేవలో ఆర్యవైశ్యులు ఎప్పుడు ముందుంటారని కొనియాడారు. ప్రత్యేకంగా బోయినపల్లి ఆర్యవైశ్య సంఘ సభ్యులుగా 800 కుటుంబాలు కాగా ఒక్కొక్కరు సుమారు 300 మంది ఓటర్ల ను ప్రభావం చూపుతారని వివరించారు.ఆర్యవైశ్యులు ప్రేమాభిమానాలు చాటుతూ ఎంతోమందికి అండగా నిలిచారని కొనియాడారు.పేదలు,వెనుకబడి కుటుంబాలకు చెందిన వారిలో సుమారు ఐదు మందికి పెళ్లిళ్లు చేసి తమ దాతృత్వాన్ని చాటారని స్పష్టం చేశారు. ఆర్యవైశ్యుల్లో 30% మంది కోటీశ్వరులు కాగా 70 శాతం మంది మధ్యతరగతి, పేదలు మధ్య తరగతి వారు ఉన్నారని వివరించారు. వారి సంక్షేమం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీయిచ్చారు. ఆర్యవైశ్య భావనాలు, సముదయాల నిర్మాణం కోసం ముందుంటాఅని స్పష్టం చేశారు.టిఆర్ఎస్ హ్యాట్రిక్ మరియు మాధవరం కృష్ణారావు ఎమ్మెల్యే హ్యాట్రిక్ విజయానికి సహకరిస్తామని ఆర్యా వైశ్యలు చెప్పారు.ఈ కార్యక్రమం లో ముద్దం నరసింహ యాదవ్ గారు మరియు టిఆర్ఎస్ నాయకుల సమక్షంలో ఆర్యవైశ్య సంఘం బోయిన్పల్లి అధ్యక్షులు కైలాష్ రామ చంద్రం, సెక్రెటరీ యేలకంటి మురళీకృష్ణ, నిజాంపురం రాము, ట్రెజరర్ పురం దుర్వాసులు, కోర్ కమిటీ సభ్యులు గూటూరి వెంకట్ రమణ ,ఉప్పల అశోక్, కొత్త శివకుమార్ ,కందూరి నాగిశెట్టి, ఆర్యవైశ్య కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# హామీచ్చి మోసం చేసిన మంత్రి మల్లారెడ్డి ఓడించండి

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల సాధనకై ఓటు వేద్దాం రాథోడ్ సంతోష్**

**మేడ్చల్,విశాలభారతి:** ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ మేడ్చల్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని 2007 నుండి పోరాటం చేస్తుంటే గెలిచిన ప్రతి ఎమ్మెల్యే ప్రభుత్వ డిగ్రీ కళాశాల మేం ఏర్పాటు చేస్తామని హామీలు ఇచ్చి విద్యార్థులను మోసం చేశారని. మంత్రి మల్లారెడ్డి గతంలో ఎమ్మెల్యేగా గెలిస్తే ప్రభుత్వ డిగ్రీ కళాశాల నా సొంత బిల్డింగ్ లో నిర్వహిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసే బాధ్యత నాదని మాయ మాటలు చెప్పి విద్యార్థులను నుండి గతంలో ఓట్లు వేయించుకున్నారు. గత హామీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని ఇప్పటివరకు నెరవేర్చలేదుని




కాబట్టి ఎన్నికల్లో మంత్రి మల్లారెడ్డిని ఓడించండి అని పిలుపునిచ్చారు.

ఓటు హక్కు ఉన్న ప్రతి విద్యార్థులు విద్యార్థి తల్లి దండ్రులను విజ్ఞప్తి చేశారు. డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేస్తామన్న వారికి ఓటు వేయండిని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మేడ్చల్ కి రాలేదు కానీ మల్లారెడ్డి కి మాత్రం యూనివర్సిటీ, మెడికల్ కాలేజ్, విద్యా సంస్థలకు మాత్రం పర్మిషన్లు వచ్చాయని ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్ అన్నారు. విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల కావాలి అని పోరాటం చేస్తున్న రాలేదు. మల్లారెడ్డి కి మాత్రం విద్యాసంస్థలు పెరుగుతున్నాయని. మేడ్చల్ కి వచ్చిన ప్రతి మంత్రి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన డిగ్రీ కళాశాల మాత్రం రాకపోవడం సిగ్గుచేటు అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాటల ప్రభుత్వం తప్ప చేతల్లో లేదని తెలియజేశారు. విద్యావ్యవస్థకు వ్యతిరేక ప్రభుత్వంగా బిఆర్ఎస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకై ఓట్లు వేద్దాం. డిగ్రీ కళాశాల సాధనకై పోరాటం చేద్దాం. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యులు శ్యామ్ రావ్, ఎస్ఎఫ్ఐ నాయకులు నిఖిల్, రాకేష్, కార్తీక్, అనిల్, మనీష్ తదితరులు పాల్గొన్నారు.







# అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ

- ఆందోళనలో స్థానికులు
- అధికారులు పట్టించుకోక పోవడం లేదని ఆవేదన.
- అధికారంలోకి రాగానే సమస్యకు శాశ్వత పరిష్కారం
- మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్

**మేడిపల్లి,విశాలభారతి:** బోడుప్పల్,పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్లో బీఆర్ఎస్ పార్టీ పాలన అస్తవ్యస్తంగా తయారైందని మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. శనివారం బోడుప్పల్,పీర్జాదిగూడ కార్పొరేషన్ల పరిదిలో పీర్జాదిగూడ నగర అధ్యక్షులు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో పర్యటించారు.బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లోని చెంగిచెర్ల చింతల చెరువు పక్క నుండి 10 ఫీట్ల కాలువ తవ్వి డ్రైనేజీ వాటర్ ను పిర్జాదిగూడ నగరంలోని 1వ వార్డు అయోధ్య నగర్ కాలనీలోకి నేరుగా మరలిస్తున్నారు.గత నాలుగైదు రోజుల నుండి ఒకటవ వార్డు ప్రజలు కాలనీవాసులు ఆ డ్రైనేజీ వాటర్ నుండి వస్తున్న దుర్వాసన భరించలేక అధికారులకు చెప్పిన పట్టించుకోకపోవడంతో కాలనీవాసులు నానా ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు.కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి సంప్రదించడంతో ఇట్టి సమస్యపై మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ దృష్టికి తీసుకు వెళ్లడంతో సందర్శించారు.అధ్యక్షులు కాలనీవాసులను వారికి ఉన్నటువంటి సమస్యలను అడిగి తెలుసుకోవడంతో వెంటనే ఉన్నత అధికారులకు ఫోన్ చేసి వారి ముందే మాట్లాడి సమస్య పరిష్కారానికి తక్షణమే కృషి చేయాలని ఉన్నతాధికారులకు చెప్పి కాలనీవాసులకు భరోసా కల్పించారు.

# ఎల్బీనగర్ కాంగ్రెస్‌కు ఎదురు దెబ్బ

- బీఆర్ఎస్‌లో చేరిన సీనియర్ నేత రాఘువాచారి
- సుధీర్‌రెడ్డిని గెలిపించుకుంటామని ధీమా




**ఎల్బీనగర్, విశాల భారతి:** తెలంగాణ రాష్ట్ర స్వర్ణకార సంఘం అధ్యక్షుడు, గతంలో చంపాపేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ కాంటెస్టెడ్అభ్యర్థి వింజమూరి రాఘువాచారి, ఆయన అనుచరులు ఎల్బీనగర్ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ వర్కింగ్‌ప్రెసిడెంట్ , మున్సిపల్‌మంత్రి కేటీఆర్‌సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్‌రాఘువాచారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ముందుగా రాఘవచారి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్‌లేకనే బీఆర్ఎస్‌పార్టీలో చేరుతున్నామన్నారు. కాంగ్రెస్‌పార్టీలో ఎవరికి వారే పదవులకోసం పాకులాడుతున్నారు తప్పా.. ప్రజల కష్టాలు పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. ముఖ్యంగా ఎల్బీనగర్ నియోజకవర్గానికి అవగాహన లేని వ్యక్తిని పార్టీ అభ్యర్థిగా నిలబెట్టారని మండిపడ్డారు. ఢిల్లీ నుంచి ఊడిపడిన వ్యక్తి ఎల్బీనగర్‌ను ఏమి అభివృద్ధి చేస్తాడని ఎద్దేవా చేశారు. సీఎం కేసీఆర్‌నాయకత్వంలో తెలంగాణ దినదినాభివృద్ధి చెందుతోందన్నారు.

ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఆయననే మరోసారి గెలిపిస్తాయని తెలిపారు. అలాగే కేసీఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో అన్ని వర్గాల వారికి మేలు చేస్తుందని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి సుధీర్‌రెడ్డిని గెలిపించుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కవిత, చెన్నా, భాస్కర్, లలిత, రజిత, వెంకటా చారి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# అత్యధిక మెజార్టీతో గెలుస్తా..

**బిజెపి అభ్యర్థి పూసరాజు..**



**ముషీరాబాద్,విశాల భారతి:** ముషీరాబాద్ ప్రజలు బిజెపి నాయకులు, కార్యకర్తలు కార్పొరేటర్లు అందరి సహకారంతో ముషీరాబాద్ లో బీజేపీ జెండా ఎగరవేస్తామని ముషీరాబాద్ అభ్యర్థి పూసరాజు ధీమా వ్యక్తం చేశారు. అంతేకాదు వారి సహకారంతో అత్యధిక మెజార్టీతో గెలుస్తామన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం చేపల మార్కెట్ తోపాటు తదితర ప్రాంతాల్లో బిజెపి శ్రేణులతో కలిసి పూస రాజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికుడైన పూస రాజు ను ప్రజలు గజమాలలు హారతులతో స్వాగతం పలుకుతున్నారు. ప్రతి కాలనీ బస్తీ ప్రతి ఇంటింటికి వెళ్తూ ఓటర్లు, ప్రజలు, యువతను కలుస్తూ తమకు మద్దతు తెలిపి అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు. అనంతరం పూసరాజు మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో అన్నివర్గాల ప్రజల ఆదరణ తమకు ఉందని ప్రజలతో నిరంతర సంబంధాలు అనుబంధాలను కొనసాగిస్తున్నానని తెలిపారు. అవకాశం కల్పిస్తే అన్ని వర్గాల ప్రజలకు ఉపకరించే కార్యక్రమాలు చేపడతానని, ఓటర్లు తమను ఆశీర్వదించాలని కోరారు.



# వరి కోనుగోలు కేంద్రం ప్రారంభం

**విశాల భారతి,ధర్పల్లి:** ధర్పల్లి ఫార్మర్ ప్రొడ్యూసర్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ (ఎన్సిడిసి ఎఫ్ఈఓ )సంఘం ఆధ్వర్యంలో ధర్పల్లి మండలం దుబ్బాక గ్రామంలో వరి కొనుగోలు కేంద్రము జారీ అయినా సందర్భంగా శనివారం రోజు ఉదయం 10 గంటలకు దుబ్బాక గ్రామంలో వరి కొనుగోలు ప్రారంభించిన చైర్మన్ జిర్ర మహిపాల్ యాదవ్.

ఈ సందర్భంగా చైర్మన్ జీర్ర మైపాల్ యాదవ్ మాట్లాడుతూ.....వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసిన సందర్భంగా రైతులందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని, ప్రతి ఒక్కరూ ఈ సంఘంలో సభ్యత్వం తీసుకోవాలని ఆయన కోరారు. వరి కొనుగోలు మద్దతు ధర ఏ గ్రేడ్ వరి రూ..2203/ అలాగే బి గ్రేడ్ వరి మద్దతు ధర రూ.2183/ కేటాయించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌశాధికారి నల్ల పెంటన, సి ఈ ఓ సుజాత, డైరెక్టర్ మిట్టపల్లి వెంకటేశ్వర్లు మరియు దుబ్బాక గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# కొత్తపేటలో గడప గడపకు బీఆర్ఎస్

**సుధీర్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం**

**ఎల్బీనగర్, విశాల భారతి:** ఎల్బీనగర్‌నియోజకవర్గం కొత్తపేట డివిజన్‌లో శనివారం బీఆర్ఎస్‌నాయకులు గడప గడపకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. కొత్తపేట డివిజన్ బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ యాసిన్ ఆధ్వర్యంలో భరత్ నగర్ కాలనీలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డికి ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా యాసిన్ మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని సుధీర్ రెడ్డి అన్ని రకాలుగా అభివృద్ధి చేశారని తెలిపారు. స్కై ఓవర్లు, అండర్ పాస్ లు, పార్కులు, స్విమ్మింగ్ పూల్స్, రోడ్లు ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. సుధీర్‌రెడ్డి చేసిన అభివృద్ధే మరోసారి ఆయనను గెలిపిస్తుందని యాసిన్‌అన్నారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి సుధీర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇటికల యాదగిరి, జోగు నగేశ్, బట్టు ఆంజనేయులు, నాని తదితరులు పాల్గొన్నారు.

# కల్లు దుకాణాల ఆకస్మిక దాడులు ఆపాలి

**తెలంగాణ గౌడ్ సంఘం అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ రావు గౌడ్...**



**ముషీరాబాద్,విశాల భారతి:** కల్లు దుకాణాలపై ఆకస్మిక దాడులను తక్షణమే ఆపాలని తెలంగాణ గౌడ్ సంఘం అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్ రావు గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ , తెలంగాణ డిజిపి అంజనీ కుమార్, సిటీ కమిషనర్ సందీప్ శాండిల్యాను కలిసి వినతి పత్రాలను అందజేసినట్లు శనివారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో ఆయన తెలిపారు. నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ఆధ్వర్యంలో నగర పోలీసులు సీఆర్పీఎఫ్ బృందాలతో వెళ్లి కల్లు దుకాణాలపై దాడులు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. ఆయుధాలతో పోలీసులు వెళ్తే గౌడ్స్ అంతా భయభ్రాంతులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత పదేళ్లు ప్రశాంతంగా దుఖాణాలు నడుపుకున్న గౌడ్స్ ఈ దాడులతో ఆందోళన చెందుతున్నారని తెలిపారు.ఈ దాడుల వెనక రాజకీయ కుట్ర ఉందన్న అనుమానం వ్యక్తం చేశారు. తక్షణమే దాడులను ఆపేయాలని లేకుంటే ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com

ఆదివారం,
05 నవంబర్ 2023
హైదరాబాద్




# బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన దయానంద్ యాదవ్

**బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడేది బిఆర్ఎస్ పార్టీ**

మేడ్చల్ ,విశాలభారతి: మేడ్చల్ మండల పరిధిలోని రాజ బొల్లారం తాండ గ్రామపంచాయతీ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన మేడ్చల్ మండల అధ్యక్షుడు చీర్ల దయనంద్ యాదవ్. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్, మండల యువజన విభాగం అధ్యక్షుడు హారత్ రెడ్డి,డబిల్ పూర్ గ్రామ మాజీ సర్పంచ్ రాజా మల్లారెడ్డి, గ్రామ సర్పంచ్ మంగ్య నాయక్, కో ఆప్షన్ సభ్యులు మాలోత్ రవి నాయక్ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి అభివృద్ధి పరిచిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు. 76 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ప్రతిపక్ష పార్టీలు ప్రజా సంక్షేమాన్ని మరిచి వారి సంక్షేమం కోసమే పనిచేశాయని, కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొమ్మిదేళ్లలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధితో తెలంగాణ రాష్ట్రం దేశ తలసరి ఆదాయాన్ని మించిన ఆదాయంతో శరవేగంగా అభివృద్ధి చెందుతుందని ఇది మింగుడుపడని ప్రతిపక్ష పార్టీలు అభివృద్ధి ప్రదాత కెసిఆర్ పై, బిఆర్ఎస్ పార్టీపై విషం చిమ్ముతూ విద్వేషాలను రెచ్చగొట్టడమే పనిగా పెట్టుకున్నారన్నారు. ఇలాంటి నాయకుల పట్ల ప్రజలను జాగృతం చేస్తూ నాయకులు, కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేసి బిఆర్ఎస్ పార్టీకి హ్యాట్రిక్ విజయాన్ని అందజేయాలని అన్నారు. ఇప్పటివరకు ఏ నాయకుడు చేయని పనులను మంత్రి మల్లారెడ్డి మేడ్చల్ నియోజకవర్గంలో సొంత నిధులతో అభివృద్ధి పనులు చేపట్టిన ఘనత మంత్రి మల్లారెడ్డి ది మంత్రి మల్లారెడ్డికి ఓ వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని నాయకులకు కార్యకర్తలకు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఉప్పు సర్పంచ్ నరేష్, గ్రామ అధ్యక్షులు రవీందర్ నాయక్, మాజీ అధ్యక్షులు చందర్ నాయక్, రాజేందర్, బూత్ కమిటీ సభ్యులు రాజ్, కుమార్, చంద్రశేఖర్, సాయికుమార్, జగన్, గణేష్, కిషోర్, సురేష్, రెడ్డి, రవి, రాజ్, కుమార్, బన్సిలాల్, రాజు, కార్యకర్తలు గ్రామ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోనే రోల్‌మోడల్‌గా బాల్కొండను తీర్చిదిద్దుతా

- నాపై ఎన్ని ఆరోపణలు చేస్తే,అంతకు రెట్టింపు అభివృద్ధి చేసి చూపిస్తా
- మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి




**బాల్కొండ,విశాలభారతి:** రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆశీస్సులతో బాల్కొండ నియోజకవర్గాని కనివినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేశానని,మళ్లీ తనను ఆశీర్వదించి మూడోసారి గెలిపించాలని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భాగంగా ఆయన మోర్తాడ్ మండంలోని సుంకెట్, దోన్‌పాల్,గాండ్లపేట్ లలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఆయా గ్రామల్లో మహిళలు బోనాలతో,గ్రామస్తులు వలగొడుగు,డప్పులతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి వేముల మాట్లాడుతూ మళ్లీ ఆశీర్వదించండి సీఎం కేసీఆర్ సహకారంతో రాష్ట్రంలోనే బాల్కొండ నియోజకవర్గాన్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతానని అన్నారు.

తనపై బీజేపీ,కాంగ్రెస్ అభ్యర్థులు చిల్లర మల్లర ఆరోపణలు చేస్తూ వస్తున్నారని, వారెంత ఆరోపణలు చేస్తే అంతగా అభివృద్ధి చేసి చూపుతానని ఆయన స్పష్టం చేశారు.బీజేపీ అభ్యర్థి పదేళ్లుగా హైదరాబాద్‌లో ఉండి ఇప్పుడు నియోజకవర్గానికి వచ్చారని,పాపం ఆమెకు ఇక్కడి గ్రామాల అభివృద్ధి ఎలా జరిగిందో తెలియదని,ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్‌ను చదవి వెళ్లిపోతున్నారని,ఇక్కడ అభివృద్ధి గురించి ప్రజలకు తెలుసునని, తన గురించి ఇక్కడ ప్రజలందరికీ తెలుసునని ఎవరో ఏమో చెబితే నమ్మే పరిస్థితిలో వారు లేరన్నారు.కాంగ్రెస్ అభ్యర్థి వస్తే గ్రామాల్లో ప్రజలు నిలదీ యాలని ఆయన కోరారు. ఇక్కడికి వచ్చి ఏవేవో హామీలిస్తున్నాడని,కర్ణాటకలో అలవిమాలిన హామీలిచ్చి ప్రజలను మోసం చేసిన ఉదంతాన్ని గుర్తు చేసి ప్రశ్నించాలని అన్నారు. ఇప్పటి వరకు చేసిన అభివృద్ధిలో ప్రజలు అడిగినవి, అడగనివీ ఉన్నాయని,తనను బాల్కొండ నియోజకవర్గం బిడ్డలా చూసుకున్నదని, తన కుటుంబానికి అండగా నిలస్తూ వస్తున్నదని,అందుకే ప్రజలపై, నియోజకవర్గంపై ప్రేమతో అభివృద్ధి చేసుకుంటూ వెళ్తున్నానని అన్నారు. బిఆర్ఎస్ మేనిఫెస్టోని మంత్రి వేముల వివరించారు.రైతుబంధు ఆలోచన కాంగ్రెస్,బీజేపీలకు ఇంతకాలం ఎందుకు రాలేదని ఆయన ప్రశ్నించారు.కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ వచ్చి కాంగ్రెస్ వస్తే కరెంట్ ఐదు గంటలిస్తామని చెప్పడం విడ్డూరమని,ఇక్కడ 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్న విషయం పాపం ఆయన తెలియనట్టుందని,జనాలు నవ్వుకుంటూన్నారని ఆయన ఎద్దేవా చేశారు.ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతే కాంగ్రెస్ హయాంలో వసూళ్ల పర్వం కొనసాగేదని గుర్తు చేశారు.కాంగ్రెస్ వస్తే మూడు గంటల కరెంటు,బీజేపీ వస్తే పైసలకు కరెంటు, తస్మాత్ జాగ్రత్త అని ప్రజలకు సూచించారు.జై శ్రీరాం నినాదాలు తప్ప బీజేపీ ఏమీ చేయలేదన్నారు.సుంకెట్, గాండ్లపేట్‌లో చెక్‌డ్యాంలు తనను ఎవరూ అడగకుండానే నిర్మింపజేశానని,వేలాది ఎకరాలకు సాగునీటి ప్రయోజనం చేకూరుతున్నదన్నారు.దోన్‌పాల్ చిన్న గ్రామమైనా నలుదిక్కులా బీటీ రోడ్లు వేయించానని,హన్మంత్‌రెడ్డి ఎత్తిపోతలకు స్టీల్‌పైప్ లైన్ కోసం సీఎంను కోరితే అంగీకరించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇక హన్మంత్‌రెడ్డి లిఫ్టుకు ఎటువంటి సమస్యలు ఉండబోవన్నారు. ఈ ప్రచారంలో మండల, గ్రామ నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి

- కౌన్సిలర్ కౌడే మహేష్
- రెండవసారి ఎమ్మెల్యే గా చామకూర మల్లారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం
- మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డులో ప్రచారంలో పాల్గొన కౌన్సిలర్



**మేడ్చల్,విశాలభారతి:** మేడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చామకూర మల్లారెడ్డిని వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలిపించుకోవడానికి మేడ్చల్ మున్సిపాలిటీ 23వ వార్డు తరపునుండి కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ పాదయాత్ర చేస్తూ గడపగడపకు, ప్రతి ఇంటికీ వెళ్లి ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. వార్డు పరిధిలోని గొల్ల బస్తీ, వంజరి బస్తీ, కురుమ బస్తీ, ముస్లిం బస్తీ, స్టేషన్ రోడ్డు, రైతు బజార్, మటన్ మార్కెట్ పలు గల్లీలల్లో ఇంటింటికి వెళ్లి కాలనీ వాసులను ఆప్యాయంగా పలకరిస్తూ కారు గుర్తుకే ఓటు వేయాలని ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నాం అని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని పేదలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీ కి శ్రీరామ రక్ష అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ తొమ్మిది ఏండ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతున్నట్లు తెలిపారు. పాదయాత్ర చేస్తూ ఎక్కడికి వెళ్లినా ప్రజలు ఆప్యాయంగా స్వాగతం పలుకుతున్నారని సంతోషం వ్యక్తం చేసిన కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ. సీఎం కేసీఆర్ అమలు చేసిన ఎన్నో సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి పనులను ప్రజలు మరిచిపోలేదని, ఎవరింటికి వెళ్లిన ఆసరా పెన్షన్, కల్యాణ లక్ష్మీ వంటి వాటి గురించే మాట్లాడుతున్నారని అన్నారు. తనతో పాటు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న నాయకులకు, మహిళలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపిన కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ ఓటర్లందరూ బీఆర్ఎస్ పార్టీ విజయం కోసం సమిష్టిగా పనిచేసి చామకూర మల్లారెడ్డికి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీ బీ ఆర్ ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి పెంజర్ల భాస్కర్ యాదవ్, మేడ్చల్ పట్టణ మాజీ వార్డు మెంబర్ కౌడే నాగేందర్ కురుమ, 23వ వార్డు బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కౌడే శ్రీశైలం కురుమ, 23వ వార్డు బీ ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఉద్దెమర్రి రాజు ముదిరాజ్, కౌడే వెంకటేష్, పెంజర్ల సాయి యాదవ్, ప్రవీణ్ బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర బలగాలతో పోలీసుల కవాతు

**షాద్ నగర్ ,విశాలభారతి:** ఎన్నికల నేపథ్యంలో కేంద్ర బలగాలతో కేశంపేట మండలపరిధిలోని సంగెం, కొత్తపేట, సంతపూర్ గ్రామాలలో పోలీసులు కవాతు నిర్వహించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు శనివారం సాయంత్రంరూరల్ సీఐ లక్ష్మిరెడ్డి, స్థానిక ఎస్సై బిఎస్ఎస్ వరప్రసాద్ ఆధ్వర్యంలో కేంద్ర బలగాలు, పోలీసులు గ్రామాలలోని రహదారుల గుండా కవాతు నిర్వహించారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు, ప్రజలలో ధైర్యం నింపేందుకు పోలీసు కవాతు నిర్వహించామని వారు తెలిపారు.